**హిస్ హోలినేస్ ఆగా ఖాన్ భారత్ పర్యటన (సెప్టెంబర్ 17-29, 2013)**

సెప్టెంబర్ 17, 2013

హిస్ హోలినేస్ ఆగా ఖాన్ 17 నుండి 29 సెప్టెంబర్, 2013 వరకు భారత్ లో పర్యటించనున్నారు. సెప్టెంబర్ 18 న వారు ఉప రాష్ట్రపతి తో భేటీ కానున్నారు.

ఢిల్లీ లో వారు ఇంకా రాష్ట్రపతిని మరియు ప్రధాన మంత్రిని వెళ్ళి కలుస్తారు. విదేశీ మంత్రి, పట్టణాభివృద్ధి మరియు పార్లిమెంటరీ వ్యవహారాల మంత్రి, సంస్కృతి మంత్రి మరియు రాజ్య సభలో ప్రతిపక్ష నాయకుడు హిస్ హోలినేస్ ఆగా ఖాన్ ను వెళ్ళి కలుస్తారు.

న్యూ ఢిల్లీ లో సెప్టెంబర్ 18, 2013 న పునరుద్ధరించబడిన హుమాయూన్ సమాధి ప్రారంభ కార్యక్రమమునకు ఆయన అధ్యక్షత వహిస్తారు. ఈ కార్యక్రమాలే కాక, వారు ఇంకా ఈ పర్యటన లో భాగంగా, ఆగా ఖాన్ డెవలప్మెంట్ నెట్వర్క్ (ఏకేడిఎన్) ఆధ్వర్యములో ముంబై మరియు హైదరాబాద్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను సందర్శిస్తారు.

న్యూ ఢిల్లీ
సెప్టెంబర్ 17, 2013